క్లుప్తంగా

ఎస్‌ఎస్‌కే సమాజ్ అధ్యక్షుడికి సన్మానం



ఆర్మూర్: పట్టణ ఎస్‌ఎస్‌కే సమాజ్ అధ్యక్షుడిగా ఎన్నికైన రెడ్డిప్రకాష్‌ను సమాజ్ కార్యవర్గ సభ్యులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సమాజ్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

గల్ఫ్ ఏజెంట్‌పై చర్యలు తీసుకోవాలి

నందిపేట్: గల్ఫ్ దేశానికి పంపిస్తానని చెప్పి మోసం చేసిన తల్వేద గ్రామానికి చెందిన గల్ఫ్ ఏజెంట్ అవుసలి నారాయణపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధితులు సోమవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. డొంకేశ్వర్ మండలం సిర్పూర్ గ్రామానికి చెందిన ధనుష్‌గౌడ్, తరుణ్‌గౌడ్ సోదరులను బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశానికి పంపిస్తానని తండ్రి చెర్లపల్లి గణేశ్‌గౌడ్ రూ. 4 లక్షలు ఏజెంట్ నారాయణకు ఇచ్చాడు. వీరితో పాటు పదిమంది గల్ఫ్ దేశానికి వెళ్లేందుకు సుమారు రూ. 20 లక్షల డబ్బులు కట్టారు. తీరా గల్ఫ్ దేశాలకు పంపించకుండా మోసం చేశాడని బాధితులు వాపోయారు. తాము కట్టిన డబ్బులు ఇవ్వకుండా బెదిరింపులకు పాల్పడుతున్నాడని తెలిపారు. తమను మోసం చేసిన నారాయణపై చర్యలు తీసుకోవాలని బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు.

విత్తనాలు పంపిణీకి సిద్ధం

నందిపేట్: మండలంలోని అయిలాపూర్, చింరాజ్‌పల్లి సహకార సంఘాల్లో జీలుగ విత్తనాలు రాయితీపై పంపిణీకి సిద్ధంగా ఉంచినట్లు మండల వ్యవసాయాధికారిణి జ్యోత్స్న భవాని సోమవారం తెలిపారు. 30 కిలోల బస్తా రాయితీపై రూ. 1116కు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. విత్తనాలు కావాల్సిన రైతులు పట్టా పాసుపుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీతో మండల వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

పిరమిడ్ నిర్మాణానికి ఆర్థికసాయం



బోధన్: కామారెడ్డి జిల్లా వడ్లూర్ ఇల్చిపూర్‌లో శ్రీ జ్ఞాన సరస్వతీ పిరమిడ్ ధ్యాన మహా శక్తి క్షేత్రం పిరమిడ్ నిర్మాణానికి బోధన్‌కు చెందిన ప్రముఖ పిరమిడ్ ధ్యాన మాస్టర్లు కమల కుమారి, అప్పల నాయుడు దంపతులు రూ. 11 వేల ఆర్థికసాయం అందించారు. గ్రామంలో ఆదివారం పిరమిడ్ ధ్యాన శిక్షణా తరగతులు నిర్వహించి ధ్యాన విశిష్టతను వివరించినట్లు వారు తెలిపారు. ప్రకృతిని కాపాడుకుంటేనే మానవాళికి మనుగడ ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ధ్యానాన్ని తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలని సూచించారు.

23న ఆర్యసమాజ్‌లో సత్సంగ్ సమ్మేళనం

బోధన్: పట్టణ కేంద్రంలోని ఆర్యసమాజ్ మందిరంలో పౌర్ణమిని పురస్కరించుకుని ఈ నెల 23న సత్సంగ్ సమ్మేళనం నిర్వహించనున్నట్లు ఆర్యసమాజ్ పట్టణ ప్రతినిధి ప్రదీప్ గుప్తా సోమవారం తెలిపారు. కామారెడ్డికి ఆర్ష గురుకులానికి చెందిన స్వామి బ్రహ్మానంద సరస్వతిచే దివ్య మానవ నిర్మాణ విధి అంశంపై ప్రవచనం ఉంటుందని పేర్కొన్నారు. నేటి ఆధునిక జీవన గమనంలో నిత్యం ఎదురువుతున్న సమస్యలకు పరిష్కార మార్గాలు సూచిస్తూ, ఆరోగ్యం, ఆనందం, సుఖమయ జీవనం కోసం అవగాహన కల్పించే లక్ష్యంగా స్వామి వారి ప్రవచనం, బోధనలు ప్రవచనంలో ఉంటాయని వివరించారు. ఆర్య సమాజ్ సభ్యులు, పట్టణ ప్రజలు సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు.

బీసీ రిజర్వేషన్లు పెంచాకే ఎన్నికలు నిర్వహించాలి

సుభాష్‌నగర్: సీఎం రేవంత్‌రెడ్డికి బీసీల సంక్షేమంపై చిత్తశుద్ధి ఉంటే వారి రిజర్వేషన్లు పెంచాలని, ఆ తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మా దాసు స్వామి యాదవ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హా మీ మేరకు బీసీ రిజర్వేషన్లు 20శాతం నుంచి 42 శాతానికి పెంచాలన్నారు. ఆరు గ్యారెంటీల తరహాలో నే ఈ హామీని కూడా విస్మరిస్తే బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. బీసీలకు న్యాయం జరగకుంటే అన్ని బీసీ కులాలను కలుపుకుని ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఉద్యమాన్ని చేపడుతామని హెచ్చరించారు.

బోధన్ సంతలో అసౌకర్యాల చింత

- వసతుల లేమితో ఇబ్బందులు పడుతున్న వ్యాపారులు, ప్రజలు
- పట్టించుకోని బల్దియా అధికారులు



బోధన్‌లోని సంత

బోధన్‌టౌన్: పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో నిర్వహించే వార సంత కనీస వసతుల లేమి తో కొట్టుమిట్టాడుతోంది. ప్రతి వారం పట్టణం నలుమూలల నుంచి వ్యాపారులు, వినియోగదారు లు అధిక సంఖ్యలో ఇక్కడికి వచ్చి కూరగాయలు, ఇతరాత్ర వస్తువులు కొనుగోలు చేస్తుంటారు. కనీస సౌకర్యాలు కరువవ్వడంతో వారంతా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తైబజార్ యాజమాన్యానికి వసూళ్లపై ఉన్న శ్రద్ధ మౌలిక వసతులు కల్పించడంలో లేదని వ్యాపారులు పేర్కొంటున్నారు. గత 80 ఏళ్లుగా ఆదివారం రోజున పెద్ద సంత జరుగుతుంది. ఈ సంతకు బోధన్ డివిజన్‌లోని గ్రామా లతో పాటు పక్క రాష్ట్రాలు అయిన మహారాష్ట్ర, కర్ణాటక నుంచి కూరగాయలు క్రయవిక్రయాలు నిర్వహించేందుకు వ్యాపారులు వస్తుంటారు. ఏళ్ల చరిత్ర ఉన్న సంతలో ప్రతీ ఆదివారం సుమారు 600 కూరగాయల దుకాణాలు వెలుస్తాయి. వ్యాపారులు తినడానికి వసతి, నీటి సౌకర్యం, మురుగు కానీ సంతలో మాత్రం సౌకర్యాలు కల్పించడంలో అధికారులు, తైబజార్ నిర్వాహకులు విఫలమయ్యారు.

రోడ్డుపైనే సంత

పాత బస్టాండ్ సమీపంలో రోజు ఏర్పాటు చేసే కూరగాయల దుకాణాలతో పాటు ఆదివారం సంత సాగుతుండేది. పెరుగుతున్న జనాభాతో పాటు సంత విస్తీర్ణం ఎక్కువ అవడంతో గోషాలలోని ప్రధాన రహదారిపై సంతను ఏర్పాటు చేశారు. దీంతో ఆదివారం వచ్చిందంటే గోషాల కాలనీలోని ప్రజలకు రాకపోకలకు ఇబ్బందిగా ఉంటుంది.

సంత రోజు రూ. 50 వసూలు

బల్దియా అధికారులు తైబజార్‌కు ఈ సంతను రూ. 21 లక్షలకు అప్పగించారు. తైబజార్ యాజమాన్యం రోజుకు పర్మినెంట్ దుకాణానికి రూ. 30 చొప్పున వ్యాపారుల నుంచి వసూలు చేస్తారు. ఆదివారం సంత రోజున దుకాణానికి రూ. 50 వసూలు చేస్తున్నారు. బల్దియా ఆధ్వర్యంలో రూ. లక్షలు వెచ్చించి కూరగాయల వ్యాపారుల కోసం గదులు నిర్మించినా అందులో కొన్ని మాత్రమే ఉపయోగంలోకి వచ్చాయి. మరికొన్ని ఖాళీగానే ఉన్నాయి. గ్రామాల నుంచి వచ్చే వ్యాపారులకు తినడానికి భోజనశాల లేక పోవడంతో దుమ్మూధూళిలోనే తినాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు సంతలో వసుతులు కల్పించాలని వ్యాపారులు కోరుతున్నారు.

మహిళా సంఘాలే పర్యవేక్షించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

రెంజల్: ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న మౌలిక సదుపాయాలు, మరమ్మతుల బాధ్యతలను ఆయా గ్రామ సంఘాల మహిళా ప్రతినిధులే పర్యవేక్షించాలని ఎంపీడీవో శ్రీనివాస్ సూచించారు. రెంజల్ ఐకేపీ కార్యాలయంలో సోమవారం మండల మహిళా సమాఖ్య మహాసభను అధ్యక్షురాలు లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ.. మండలంలోని 18 ప్రభుత్వ పాఠశాలలకు రూ.74 లక్షలు మంజూరయ్యాయని పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో ప్రతినిధులుగా ఉన్న మహిళా సంఘాల సభ్యులు ముందుగా అవసరమైన పనులను గుర్తించి పూర్తి చేయించాలని సూచించారు. బడులు ప్రారంభించే సమయానికి కనీసం సగం పనులు పూర్తి చేయించాలని పేర్కొన్నారు. అంతకు ముందు ఎంపీడీవోతో పాటు ఎంఈవో గణేశ్‌రావు, పీఆర్ డీఈ రాజయ్య, ఏఈలు మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి చేపట్టాల్సిన పనులను గుర్తించారు. ఏపీఎం చిన్నయ్య, ఎంపీవో గౌస్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాధికారత కోసమే స్త్రీనిధి రుణాలు



టెంట్ హౌస్‌ను ప్రారంభిస్తున్న మేనేజర్ అనంత కిశోర్

కమ్మర్‌పల్లి: మహిళలు ఆర్థిక సాధికారత సాధించాలన్న లక్ష్యంతో మహిళా సంఘాల సభ్యులకు స్త్రీనిధి ద్వారా రుణాలు అందజేస్తున్నామని స్త్రీనిధి స్టేట్ జోనల్ మేనేజర్ అనంత కిశోర్ పేర్కొన్నారు. మండలంలోని హాసకొత్తూర్‌లో మహిళా సంఘ సభ్యురాలికి స్త్రీనిధి ఐశ్వర్య పథకం క్రింద రూ.4.50 లక్షల రుణంతో మంజూరు చేసిన టెంట్ హౌస్‌ను స్టేట్ జోనల్ మేనేజర్ అనంత కిశోర్, కామారెడ్డి నిజామాబాద్ జిల్లాల స్త్రీనిధి రీజనల్ మేనేజర్ గట్టు రామదాసుతో కలిసి సోమవారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. స్త్రీనిధి కింద మహిళా సంఘ సభ్యులు చేపట్టే ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు రూ. 50 వేల నుంచి రూ. 5 లక్షల వరకు వ్యక్తిగత రుణం అందజేస్తున్నామన్నారు. రుణాలను సద్వినియోగం చేసుకొని ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. మంజూరు చేసే రుణాలకు బ్యాంకు వడ్డీ కన్నా తక్కువ వడ్డీ ఉంటుందని అన్నారు. మహిళలు చిరు వ్యాపారులు స్త్రీనిధి రుణాలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఎం కుంట గంగాధర్, సీసీ నవీన్, మహిళలు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో జీలుగ విత్తనాల పంపిణీ



బాల్కొండలో విత్తనాలను పంపిణీ చేస్తున్న ఏడీఏ



రెంజర్లలో..

బాల్కొండ: మండల కేంద్రంలోని సహకార సంఘంలో ప్రభుత్వం సబ్సిడీపై అందించిన జీలుగ విత్తనాలను భీంగల్ డివిజన్ మల్లయ్య సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంలో సహకార సంఘానికి 350 క్వింటాళ్ల జీలుగ విత్తనాలను ప్రభుత్వం సరఫరా చేసిందన్నారు. 30 కిలోల బస్తాకు రూ. 2790 ఉండగా సబ్సిడీపై రూ. 1116 అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏవో మహేందర్‌రెడ్డి, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

రెంజర్లలో..

ముప్కాల్ మండలం రెంజర్లలో ప్రభుత్వం సబ్సిడీపై సరఫరా చేసిన జీలుగ విత్తనాలను మండల వ్యవసాయాధికారి రాజుకుమార్ పంపిణీ చేశారు. రైతులు సకాలంలో విత్తనాలు తీసుకెళ్లి విత్తుకోవాలన్నారు. సీఈవో గంగాధర్, రైతులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్, ముప్కాల్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ వేసవి శిక్షణ శిబిరాన్ని ఎంపీపీ సామ పద్మ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు వేసవి శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు లింగయ్య, ప్రధాన కార్యదర్శి గంగాధర్ మాట్లాడుతూ.. ఈ శిబిరం జూన్ 1 వరకు కొనసాగుతుందన్నారు. అనంతరం జిల్లా కబడ్డీ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎంపీపీ సామ పద్మ, జెడ్పీటీసీ బద్దం నర్సవ్వ సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నాయకుడు పద్మ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ముస్కు భూమేశ్వర్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



కబడ్డీ అసోసియేషన్ కార్యవర్గంతో ఎంపీపీ, జెడ్పీటీసీ

అమ్మ ఆదర్శ పాఠశాల పనుల తనిఖీ



కమ్మర్‌పల్లి: మండలంలోని కొత్త చెరువు తండా, వాసంగట్టు తండా, ఇనాయత్‌నగర్ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద కొనసాగుతున్న నిర్మాణ పనులను ఎంపీడీవో రాజశ్రీనివాస్ సోమవారం తనిఖీ చేశారు. గదుల మరమ్మతు, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, విద్యుద్దీకరణ పనులను పరిశీలించారు. అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 30 లోగా పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. సెర్ప్ ఏపీఎం కుంట గంగాధర్, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

బట్టాపూర్‌లో అన్నదానం



మోర్తాడ్: ఏర్గట్ల మండలం బట్టాపూర్‌లో బంజారా సేవా సమితి సభ్యులు సోమవారం అన్నదానం నిర్వహించారు. బంజారుల ఆరాధ్యదైవమైన సంత్ సేవాలాల్, జగదాంబ మాత ఆలయ మూడవ వార్షికోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమంను నిర్వహించినట్లు పేర్కొన్నారు. భక్తులు, సమితి సభ్యులు పాల్గొన్నారు.

దామర చెరువు తూము మరమ్మతులు చేపట్టాలి



ఆర్డీవోకు వినతిపత్రం అందిస్తున్న కోటగిరి రైతులు

బోధన్: కోటగిరి మండల శివారులోని దామర చెరువు తూము సైడ్‌వాల్స్ పగుళ్లు ఏర్పడి నీరు లీకేజీ అవుతున్నాయని వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరుతూ ఆ గ్రామ రైతులు బోధన్‌లో ఆర్డీవో రాజేశ్వర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. లీకేజీతో నీరు వృథాగా పోతున్నాయని పేర్కొన్నారు. ఈ చెరువు నీటి ఆధారంగా సుమారు వెయ్యి ఎకరాల వరకు పంట సాగవుతుందని పేర్కొన్నారు. వెంటనూ తూము మరమ్మతులు చేపట్టి ఆదుకోవాలని రైతులు కోరారు. రైతులు వడ్ల శ్యాంసుందర్, ఉమాకాంత్, భాస్కర్, గంగాధర్, రాములు, గజేందర్, హన్మాండ్లు పాల్గొన్నారు.

అమెరికాలో పంట సాగును పరిశీలించిన ఎమ్మెల్యే



అమెరికాలో పంట సాగును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

వేల్పూర్: అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రంలో వెస్ట్ మానిటరి గ్రామంలో సాగవుతున్న బ్రొకోలి పంటను బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి సోమవారం పరిశీలించారు. డ్రిప్ ఇరిగేషన్, బెడ్ సిస్టంతో 150 ఎకరాల పంటను కేవలం నలుగురి సహాయంతో సాగు చేస్తున్నట్లు తెలిపారు. అమెరికాలో ఆధునిక పద్ధతుల్లో తక్కువ మందితో పంటలను సాగుచేస్తున్నారని పేర్కొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు



దుకాణంలో తనిఖీ చేస్తున్న పోలీసులు

ఎడపల్లి: ఎరువుల దుకాణదారులు రైతులకు నకిలీ విత్తనలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను ఏసీపీ శ్రీనివాస్ మండల వ్యవసాయాధికారి సిద్ధి రామేశ్వర్తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. విత్తనాలు తీసుకున్న రైతులకు తప్పనిసరిగా రసీదులు అందించాలన్నారు. వారి వెంట బోధన్ సీఐ నరేశ్, ఎస్సై వంశీదర్‌రెడ్డి, వ్యవసాయ శాఖ సిబ్బంది ఉన్నారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకుడి మృతి



నివాళులు అర్పిస్తున్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు

రుద్రూర్: మండలంలోని అక్బర్‌నగర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అలపాటి మురళీకృష్ణ (70) అనారోగ్యంతో మృతిచెందారు. కొన్నిరోజులుగా ఆయన అనారోగ్యానికి గురికావడంతో కుటుంబీకులు హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందడంతో కుటుంబీకులు స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇందూర్ చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట అరుణ్ కుమార్ ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు నడిపింటి నగేశ్, గ్రామ అధ్యక్షుడు రాంబాబు, మాజీ ఉప సర్పంచ్ నీరడి శంకర్, బాబురావు, మురళి, కిష్టయ్య, లక్ష్మణ్, రాజ్ కుమార్, కాంతారావు తదితరులు ఉన్నారు.

అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలి



ఆర్డీవోకు వినతిపత్రం అందిస్తున్న సంఘం ప్రతినిధులు

బోధన్: పట్టణ రెడ్డికా కుల సంఘం పాన్‌గల్లీకి సంబంధించిన శ్మశాన వాటిక స్థలంలో కొందరు చేపట్టిన అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని కోరుతూ ఆర్డీవో రాజేశ్వర్‌కు సంఘం ప్రతినిధులు సోమవారం వినతిపత్రం అందజేశారు. పట్టణ శివారులోని 58/1 సర్వే నంబర్‌లో ఉన్న 26 గుంటల భూమిని గత ప్రభుత్వం తమ సంఘానికి కేటాయించగా అంతిమ సంస్కారాలకు ఉపయోగించుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ స్థలంలో పట్టణ కేంద్రానికి చెందిన అజయ్ వడియార్ అనే వ్యకి తన మనుషుల చేత నిర్మాణాలు చేపడుతున్నారని వెంటనే నిలిపివేయాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో కుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

■ సిద్ధేశ్వర స్వామి ఆలయంలో పూజలు



ఆర్మూర్: పట్టణంలోని నవనాథ సిద్దుల గుట్టపై ఉన్న సిద్దేశ్వర స్వామి ఆలయంలో భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నందీశ్వర మహరాజ్ ఆధ్వర్యంలో ప్ర ధాన పూజారి కుమార్ స్వామి వేద మంత్రోచ్ఛరణల మధ్య స్వామి వారికి పూజలు కొనసాగాయి. ఉత్సవ విగ్రహాలకు పల్లకీ సేవ చేపట్టారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు భారత్ గ్యాస్ సుమన్, సభ్యులు పీసీ గంగారెడ్డి, కొడిగల మల్లయ్య, ఆనంద్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

■ చౌడేశ్వరి దేవి ఆలయంలో..



రుద్రూర్: మండల కేంద్రంలోని శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో దేవాంగ సంఘం సభ్యులు, నగరేశ్వర ఆలయంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు వైశాఖ మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయి. ఆలయాల్లో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకం, అర్చనలు చేపట్టారు. ప్రతి ఏడాది వైశాఖ మాసంలో నెల రోజుల పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు సంఘ సభ్యులు పేర్కొన్నారు.

■ చౌట్‌పల్లిలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు



కమ్మర్‌పల్లి: మండలంలోని చౌట్‌పల్లిలో శ్రీలక్ష్మీనారాయణస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో సోమవారం ధ్వజారోహణం, అగ్నిప్రతిష్ఠ, భేరీపూజ, దేవతాహ్వానం, స్వామి వారి కల్యాణం, అశ్వవాహనసేవ తదితర కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకుడు అమరనాథ్‌చారి ఆధ్వర్యంలో పురోహితులు వైభవంగా నిర్వహించారు. ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులతో ఆలయం కిటకిటలాడింది.

■ నేటి నుంచి రేణుకాఎల్లమ్మ జాతర



వర్ని(చందూర్): చందూర్ మండల కేంద్రంలో ఈ నెల 21 నుంచి 23 వరకు రేణుకా ఎల్ల మ్మ జాతరను ఘనంగా నిర్వహించనున్నట్లు గ్రామ కమిటీ సభ్యులు సోమవారం పేర్కొన్నారు. ఆలయంలో ఈ నెల 21న ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు, కల్యాణం, 22న రథం ఊరేగింపు, 23న కుస్తీ పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

■ రేపు లక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో ఉత్సవం

ఎడపల్లి: మండల కేంద్రంలోని లక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో స్వామి వారి జన్మ ఉత్సవాన్ని ఈ నెల 22న నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి గింజుపల్లి వేణు సోమవారం తెలిపారు. ఆలయంలో ఉదయం చందన అభిషేకం, అమ్మవారికి తిరునక్షత్ర కల్యాణం, అన్నదానం, పల్లకి సేవ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొవాలని కోరారు.

ఎరువులు, విత్తనాలు అందించాలని వినతి



డొంకేశ్వర్‌లో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

డొంకేశ్వర్: పంటలు సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వం నుంచి విత్తనాలు, ఎరువులను సబ్సిడీపై పంపిణీ చేయాలని కోరుతూ అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం నాయకులు తహసీల్దార్‌కు సోమవారం వినపత్రం అందజేశారు. రైతులకు ఏకకాలంలో రూ. రెండు లక్షల రుణమాఫీ చేసి 50 శాతం సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలు అందించాలని కోరారు. వరిపై రూ.500 బోనస్‌తో పాటు ఇటీవల వడగళ్ల వానకు పంటలు నష్టపోయిన వారికి నష్టపరిహారం అందించి పంటల బీమాను అమలు చేయాలన్నారు. రైతు సంఘం నాయకులు గంగాధర్, మల్లయ్య, దేవయ్య, రాజలింగం, తదితరులు ఉన్నారు.

నందిపేట్‌లో..

నందిపేట్: ఖరీఫ్ సీజన్‌లో రైతులు తీసుకున్న రూ. 2 లక్షల పంట రుణ మాఫీని వెంటనే అమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా నాయకుడు కె. గంగాదర్ డిమాండు చేశారు. మండల తహసీల్ కార్యాలయంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. రైతులకు అన్ని రకాల విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులను ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజలింగం, బైన చిన్నమల్లయ్య, దేవయ్య, రైతులు పాల్గొన్నారు.

ఎడపల్లిలో..

ఎడపల్లి: మార్కెట్‌లో లభిస్తున్న కల్తీ మందులు, విత్తనాలను ప్రభుత్వం అరికట్టాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ ఏఐకేఎంఎస్ నాయకులు సోమవారం తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ.. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీని వెంటనే మాఫీచేసి కొత్త రుణాలు అందించాలని కోరారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో శ్రీప తి మల్లేశ్, లక్ష్మణ్, హనుమాండ్లు, సుదర్శన్, పోశెట్టి, గంగారాం, లక్ష్మణ్, షేక్ నసీర్, సిద్ధ పోశెట్టి, కె రవి తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌లో..

బోధన్‌రూరల్: ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కి రైతాంగానికి విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం బోధన్ మండల అధ్యక్షుడు పడాల శంకర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో తహసీల్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ గంగాధర్‌కు అందజేశారు. సుల్తాన్ సాయిలు, సీతారాం, గంగయ్య, పి పోశెట్టి, డి పోశెట్టి, పి రాములు, సీహెచ్ పోశెట్టి, భీమ్‌రావు, ఎ గంగారాం, జి లాలయ్య తదితరులు పాల్గొన్నారు.